నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
ఆదివారం
27 । జులై,2025

# ఘనంగా పాండురంగ స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 26** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణలో గల పాండురంగ స్వామి భజన మండలి 52వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చక్రాల నరసింహ ఆధ్వర్యంలో స్వామివారి మేలుకొలుపు. ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులంతా కలిసి యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనగా. మార్కండేయ స్వామి అభిషేకం, సీతారామచంద్రస్వామి పూజ, భ్రమరాంబ దేవి కుంకుమార్చన, హనుమాన్ అభిషేకం, నవగ్రహ పూజ, పాండురంగ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రుక్మిణి దేవి పాండురంగ స్వామి కళ్యాణాన్ని వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్యఅంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం వేళ స్వామి వారి ఊరేగింపుని కార్యక్రమాన్ని భజన, కోలాట మృగంత వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షులు సీతా శ్రీరాములు, భజన మండలి ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరినాథ్, సభ్యులు గుండ వెంకటేశం, ఎలగందుల సదానందం, రవీందర్, పోట్ట బత్తిని లక్ష్మయ్య, చిట్టి మల్ల లక్ష్మీనారాయణ,భారత గిరి వాసు, నోముల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి చరిత్ర విద్యార్థులకు వివరించాలి: డీఎస్పీ రాజశేఖర్ రాజు






**మిర్యాలగూడ నవభూమి జూలై 26:**-దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల చరిత్ర విద్యార్థులకు వివరించాలనీ స్థానిక డి ఎస్పి కె. రాజశేఖర్ రాజు అన్నారు. స్థానిక ఎస్ ర్ డిజి స్కూలులో శనివారం కార్గిల్ అమరవీరులను స్మరించుకుంటూ, విజయ్ దివస్ నిర్వహించిన సందర్భంగా కార్యక్రమంలో అమర జవాన్లకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృదేశం కోసం వీరోచితంగా సైనికులు పోరాడిన విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. అకడమిక్ చీఫ్ మనోజ్, డిఎం లక్ష్మణ్ రావు, స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 26 ఏళ్ల క్రితం దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన కార్గిల్ అమర జవానకు సెల్యూట్

### బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి జూలై 26:**- కార్గిల్ అమర జవాన్ల దినోత్సవం సందర్భంగా వారి పోరాటాన్ని తలుచుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమర జవాన్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై 1999 కార్గిల్ యుద్ధంలో భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ గా నిర్వహిస్తారన్నారు. యుద్ధంలో ఎంతోమంది వీర జవాన్లు తమ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారన్నారు. మంచు శిఖరాలపై మూడు నెలల పాటు వీర జవాన్లు పాకిస్తాన్ తో వీరోచితంగా పోరాడి వారి సైన్యాన్ని చిత్తుగా ఓడించి కార్గిల్ ను స్వాధీనం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య ధోనీటి శేఖర్, పిచ్చయ్య, తుకారం, ప్రసాద్, సైదులు పాల్గొన్నారు

# ఇక్కత్ పరిశ్రమ అభివృద్ధి కొరకు సహకరించాలి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 26** శనివారం భూదాన్ పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రపతి అవార్డు పొందిన వీవర్ సర్వీస్ సెంటర్ ఏడి అరుణ్ కుమార్ ని అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో సభ్యులతో కలిశారు అనంతరం ఆయననే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమలు పూర్తిస్థాయి అభివృద్ధి పరిచే విధంగా వీవర్ సర్వీస్ సెంటర్ కృషి చేయాలని కోరారు. చేనేత కళాకారులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పై అవగాహన కల్పించడంతోపాటు వారి లబ్ధి పొందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శి ముస్కురి నరసింహ, ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాలను రామ్ నరసింహ, కోశాధికారి మంగళపల్లి రమేష్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, సభ్యులు కందగట్ల శంకరయ్య, సీత కృష్ణ ,వేముల నరేష్, కడివేరు భాస్కర్, తదితరులు ఉన్నారు.



## లయన్స్ క్లబ్ రోగుల సహాయకులకు
# నిత్య ఉచిత అల్పాహార వితరణ అభినందనీయం

**మిర్యాలగూడ నవభూమి జులై 26:**- నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం లయన్స్ క్లబ్ నిర్వహించడంఅభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకుల కోసం నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు బిఎం.నాయుడు కార్యదర్శి కూటాల రాంబాబు, కోశాధికారి నారాయణరావుల ఆధ్వర్యంలో అన్ని లయన్స్ క్లబ్ ల సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమం ఎమ్మెల్యే బిఎల్ఆర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకుల కోసం నిరంతరం అల్పాహారం వితరణ కార్యక్రమము నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకొచ్చి మరోసారి మీల్స్ అండ్ మీల్స్ కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అధ్యక్ష, కార్యదర్శులు బిఎం. నాయుడు, కూటల రాంబాబులు మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజు వివిధ వేడుకలు నిర్వహించే వారు ఉచిత అల్పాహార వితరణ నిర్వహించేందుకు దాతృత్వం వహించాలని అందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. న్యూజిలాండ్ లో ఉంటున్న పృథ్విరాజ్ కావ్యల చిన్న కూతురు దర్శిని పుట్టినరోజు సందర్భంగా డిసి లయన్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, జోన్ చైర్మన్ యనగండ్ల లింగయ్య-కళావతి, మిట్టపల్లి దయానంద్ లావణ్య కూతురు మిట్టపల్లి సాయిఆశ్రిత పుట్టినరోజు సందర్భంగా ఉచిత అల్పాహార వితరణకు దాతృత్వం వహించారు. పురోహితులు కృష్ణ మోహన్ శర్మ ఆశీర్వచనాలతో కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎల్సిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రమేష్, మట్టి మనిషి, మాజీ సర్పంచ్ వేనేపల్లి పాండురంగారావు, లయన్స్ క్లబ్ సీనియర్ లీడర్లు ముక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ జె.రాజు, కోల సైదులు ముదిరాజ్, ఏచూరి భాగ్యలక్ష్మి, మురహరి, కే. అనంతరెడ్డి, క్యామ వెంకటేశం, శంకర్ రెడ్డి, వీరరాఘవులు, గుండా రామారావు, మధు, మంగతాయి, గట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






# రాజ్ పుత్ రావాలి,కావాలి అంటున్న కురవి మండల ప్రజలు







**మహబూబాబాద్ జులై 26 నవభూమి ప్రతినిధి:** మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ అంటే మహబూబాబాద్ జిల్లాలో తెలియనివారు ఉండరు. ఒక ప్రక్క సేవా కార్యక్రమాలు, మరో ప్రక్క రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన తీరుతో అందరికీ సుపరిచితుడయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని పూర్వ రాజోలు గ్రామం, ఇటీవల ఏర్పడిన హరిదాస్ తండా గ్రామములోని బాలుతండాలో 1980వ సంవత్సంలో ఒక గిరిజన వ్యవసాయ కుటుంబంలో రాజ్ పుత్ జన్మించారు. విద్యాభ్యాసం పూర్వ ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బాల్యంలోనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆకర్శించి విద్యార్థి దశలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్.యస్.యు.ఐ విభాగంలో విద్యార్థి దశలో చురుకైనా పాత్ర పోషించి విద్యార్థులకు అండగావున్నారు. అనంతరం బాల్యంలోనే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషిచేస్తూ డోర్నకల్ నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలకు సుపరిచితులుగా ఉన్నారు. అదేవిదంగా డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసి వారిని గెలిపించేందుకు ఏనలేని కృషి చేసారు. పదవులకు కొరకు చూడకుండా ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ఎంతగానో కష్టపడ్డారు. గత మునుగోడు ఉప ఎన్నికల్లో సుమారు ఒక నెల రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ గెలువు కొరకు రాజ్ పుత్ శ్రమించిన నాయకుడు. భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మహోన్నతమైన పాదయాత్రలో వారికి మద్దతుగా తెలంగాణ వ్యప్తంగా నడిచి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి దోహద పడ్డారు. 2023 లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఢిల్లీలోని అఖిల భారత్ కాగ్రెస్ కమిటీ కార్యాలయంలో కలిసి వారి అస్సీసులు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ ల అస్సీసులు ఉన్న వ్యక్తి రాజ్ పుత్. సామాజిక నేపథ్యం చూసి నట్టైతే అన్ని వర్గాల పేద ప్రజలకు, అనాధలకు, వితంతువులకు, రెక్కాడితే డొక్కాడని పేద ప్రజలకు నేనున్నానని వారికి సేవచేయాలని మంచి మనస్సుతో డేస్టినీ ఫౌండేషన్ అనే సేవా సంస్థను స్థాపించి గత 15 సంవత్సరాలుగా దిక్కులేని వారికి, అనాథ బాలబాలికలకు, పేదలను అక్కున చేర్చుకున్నారు. ఆనాథలు డెష్టినీ ఫౌండేషన్ సంస్థ, అమ్మ అనాథ ఆశ్రమం ద్వారా సుమారు 50 అనాథ పిల్లలకు వసతి, విద్య, పేదలకు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం చేస్తూ పేద కుటుంబాల విద్యార్థులకు పుస్తకాలు, బుక్స్, స్కూల్ బాగ్స్ విద్యకు కావాలసిన ఇతర సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నారు. స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అండదండలు పుష్కలంగా ఉండటంతో పాటు ఈసారి కురవి మండల జడ్.పి.టి.సి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు కిషన్ లాల్ రాజ్ పుత్ ని భారీ మెజారిటీతో గెలుపించుకోవటానికి కురవి మండల ప్రజలు ఏంతో ఆతురతతో ఎదురు చూస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కురవి మండలంలో అన్ని వర్గాల ప్రజల మద్దతున్న మాలోతు కిషన్ లాల్ రాజ్ పుత్ కి జడ్ పి టి సి గా అవకాశం కల్పించాలని కురవి మండల ప్రజలు పార్టీలకు అతీతంగా కోరుతున్నారు.

## చలో ఢిల్లీ భగీరథ
# న్యాయ సమ్మేళనంలో ఓబీసీ నాయకులు

**పాలకుర్తి నవభూమి:** చలో ఢిల్లీ భగీరథ న్యాయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు పాల్గొనడంజరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ, ఓ బి సి చైర్మన్,అనిల్ జైహింద్, పార్లమెంట్ కాంగ్రెస్పార్టీ ప్రతిపక్షనేత. రాహుల్ గాంధీ పిలుపుమేరకుకల్కటోరియ స్టేడియంలోశనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ అగ్రనాయకులు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే , రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రత్యక్ష నేతలు పాల్గొని మాట్లాడారు. ఓబీసీలకు బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్స్ ఇవ్వకుండ ఓబీసీలకుఅన్యాయం సేస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో రిజర్వేషన్ అమలుకుమద్దతుచ్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఓబీసీలంటే బీజేపీ నాయకులకు గిట్టనట్లుగా వ్యవహరిస్తూ ఓబీసీలను వ్యతిరేకిస్తూ పిఎం, నరే%శీ%ద్రమోడి బీసీనని చెప్పుకుంటూ ఓబీసీలకే మోసం చేస్తున్నాడని మండి పడ్డారు.మోడీ ప్రభుత్వంకార్పొరేట్ వ్యవస్థలకు,వ్యక్తులకు ఉన్నత కులాలకు కొమ్ముకాస్తూ వారికి దోచిపెడుతుందని దుయ్యబట్టారు ఈదేశంలో ధనికులు ధనికులుగా ఎక్కువై ఉండిపోతున్నారని ,పేదలు పేదలుగా మిగిలిపోతూ కనీస నిరుపేదలుగా మిగిలి పోతున్నారన్నారు.మోడీ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించ వలసిన అవసరం ఉన్నదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఓబీసీలకుచట్టసభల్లోరిజర్వేషన్లు, విద్య,ఉద్యోగ ప్రైవేటు వ్యవస్థలో ఉపాధి కల్పిస్తామన్నారు.ఈసమావేశంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రవాణా శాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్సీ విజయశాంతి,తెలంగాణ ఓబిసిరాష్ట్రచైర్మన్, బిసికార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్గౌడ్,ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కత్తి.వెంకట స్వామి, వైస్ చైర్మన్లు తండు. శ్రీనివాస్ యాదవ్, టిసి శ్రీనివాసన్, రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్, మెరుగు శ్రీనివాస్, జిల్లా ప్రెసిడెంట్లు లోకుంట్ల ప్రవీణ్, దేశబోయిన రవి,రాహుల్,సంతోష్, జానపాటి రవి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధికంగా ఓబీసీలు హాజరై విజయవంతం చేశారు






# శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 26** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని హస్తినాపురం కాలనీ లోగల శ్రీ శ్రీ శ్రీ ఎర్ర పోచమ్మ దేవి ఆలయ నూతన కమిటీ ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెద్దల రమేష్, ఉపాధ్యక్షులుగా పెద్దల చిన్న యాదయ్య, కరగల్ల బాల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా చేరుకు నరేష్, సహాయ కార్యదర్శి జోగు బాలేందర్ ,చెరుకు సుధాకర్, కోశాధికారిగా మూటపురం నవీన్, సంస్కృతిక కార్యదర్శిగా కొమ్ము సంతోష్, గౌరవ అధ్యక్షులుగా పోతగళ్ల బిక్షపతి, గౌరవ సహదారులుగా కరగల్ల రంగయ్య, ధర్మకర్తలుగా పెద్దల దానయ్య, పుట్టల దానయ్య, పోత గళ్ళ దానయ్య, ఎడ్ల చిరంజీవి, పోతగళ్ళ ఎల్లయ్య, ఎర్ర దానయ్య, పోత గళ్ళ నాగేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానంలో బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బిజెపి నాయకులు సైదులు



**మిర్యాలగూడ నవభూమి జూలై 26:**- వేములపల్లి మండల బిజెపి కార్యాలయంలో బిజెపి ,అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో శనివారం మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకులు బంటు సైదులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలను బిజెపి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బిజెపి అని, కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని మోసం చేస్తుందని అందులో నుండి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుందని ఇంటింటికి తిరుగుతూ తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేరవేయాలని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల ఎన్నికల కోఆర్డినేటర్ చిర్ర సాంబమూర్తి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజి సత్యనారాయణ, పెదమాం వెంకన్న, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, దళిత మోర్చా జిల్లా పగిడిపల్లి సోమయ్య, మండల ముఖ్య నాయకులు నిమ్మల జాన్ రెడ్డి, జెర్రిపోతుల శోభన్ బాబు, పెదమాం ప్రసాద్ చక్కని ఉపేందర్, నిమ్మనగోటి మహేష్, మజ్జిగపు రామ్ రెడ్డి శీలం లింగస్వామి అలకుంట్ల మహేష్ అనిల్, సతీష్, రమేష్, శివ, నరేష్ పాల్గొన్నారు

# దుబ్బతండా, మాడ్ గులపల్లి కెజిబీవీ స్కూలు, కాలేజీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్








**మిర్యాలగూడ నవభూమి జూలై 25:**- మిర్యాలగూడ మండలం దుబ్బతండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మాడుగులపల్లి మండల కేంద్రంలోని స్కూల్, కాలేజ్ లను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను, ఫుడ్ మెనూ పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. గత విద్యా సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదించండి ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.అలాగే హాస్టల్లో నీటి సదుపాయం సరిగా లేదని తెలియజేయడంతో అతి త్వరలో సమస్యని పరిష్కరిస్తామని అన్నారు.

# తడిసి ముద్దైనా సిరిసిల్ల

**సిరిసిల్ల జులై 26 నవభూమి బ్యూరో** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉదయం నుంచి కోసిన వర్షానికి తడిసి ముద్దయింది 22.5 వర్షపాతం నమోదైదని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. కురుస్తున్న వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేశారు.



నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
ఆదివారం
27 । జులై,2025



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయండి

**వనపర్తి, జూలై 26(నవభూమి ప్రతినిధి):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేడు పెబ్బేరు పట్టణానికి రానున్నారని, ఆయన పర్యటనను పెబ్బేరు ఉమ్మడి మండల ప్రజలు విజయవంతం చేయాలని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పెబ్బేరులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. గద్వాల జిల్లా పర్యటన ముగించుకొని ఆయన రంగాపూర్ మీదుగా పెబ్బేరు పట్టణానికి చేరుకోనున్నారని, రంగాపూర్ బైపాస్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఆహ్వానించి బైకు ర్యాలీతో పట్టణంలోకి తీసుకురావాలని చెప్పారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ప్రసంగిస్తారని చెప్పారు. అనంతరం పెబ్బేరు నుంచి బైకు ర్యాలీగా వనపర్తికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రసంగించనున్నారని చెప్పారు. కనుక ఉమ్మడి మండల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమా రెడ్డి, బిజెపి వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ బిజెపి అధ్యక్షుడు క్రాంతి, బిజెపి మండల రూరల్ అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్, శ్రీరంగాపురం బిజెపి మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్, బిజెపి మాజీ టౌన్ అధ్యక్షుడు కంచ ఆంజనేయులు, సర్వేశ్వర్, శివ, కార్తీక్, రామకృష్ణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత టీ షర్టుల పంపిణీ





**మహబూబాబాద్ టౌన్ జూలై 26, నవభూమి ప్రతినిధి:** కంబాలపల్లి జెడ్పీ హై స్కూల్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ, మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా టీ షర్టు పంపిణీ చేశారు. అచ్చ ప్రశాంత్-ప్రియాంక దంపతులు, 1996–97 తక్షశిల పబ్లిక్ స్కూల్ ఎస్ఎస్‌సి విద్యార్థులు రామసహాయం జయకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జి. ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ చేపడుతున్న విద్యా సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయంగా నిలిచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమం అవసరమన్నదిగా అభిప్రాయపడ్డారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యాయుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒకే డ్రెస్ కోడ్ కల్పించాలని, విద్యార్థుల్లో సమానత్వం, గౌరవ భావం పెంపొందించేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోను ఇదే తరహా టీ షర్టు అందజేసే దిశగా ట్రస్ట్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడు కొలిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయ బృంద సభ్యులు సోహన్ బీ, శ్రీనివాస్ రావు, అవునూరి రవి, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, ఝాన్సీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్, రాధిక, సువర్ణ, శ్రీజ, కవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో అభినందించారు.


# వర్షానికి కూలిన ఇల్లు పరిశీలించిన పంచాయతీ ఈవో




**ఎల్లారెడ్డిపేట జూలై 26 నవభూమి** ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఓ ఇల్లు కూలిపోగా గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ శనివారం కూలిన ఇంటిని పరిశీలించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండం శ్రీను పెంకుటిల్లు పై కప్పు శనివారం వేకువ జామున కూలిపోయింది. దీంతో వారి కుటుంబానికి నీడ లేకుండా అయ్యింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో వారికి ఎలాంటి అపాయం జరగలేదు. సమాచారం తెలుసుకున్న పంచాయతీ ఈవో ప్రవీణ్ కుమార్ కూలిన ఇంటిని పరిశీలించి తహసిల్దార్ సుజాత దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ కార్యకర్త ఇల్లు కూలిపోవడంతో కాంగ్రెస్ నాయకులు చెన్ని బాబు, మాజీ ఉపసర్పంచ్ ద్యాగం నారాయణ, మాజీ వార్డు సభ్యుడు పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట బుచ్చగౌడ్ శ్రీనివాస్ ను పరామర్శించారు.

# కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల జులై 26 నవభూమి బ్యూరో** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 27న రోజున సిఐటియు బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా

# మహాసభలను జయప్రదం చేయండి




**సిరిసిల్ల జిల్లా 26 నవభూమి బ్యూరో** అమృత్లాల్ శుక్ల కార్మిక భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ ఈనెల 27వ తారీకు ఆదివారం రోజున సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘంలో బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా మహాసభలు జరుగుతున్నాయి ఇట్టి మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి బీడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమా రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి గార్లు హాజరవుతున్నారు ఈ మహాసభలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఈ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకోవడం జరుగుతుంది ప్రభుత్వం బీడీ కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది ఎన్నికల సందర్భంగా 4000 పెన్షన్ అమలు చేస్తానని ఇప్పటికి కూడా అమలు చేయకుండా పోయింది బీడీ కార్మికులను విపరీతంగా దోపిడీ చేస్తున్న కంపెనీ యజమానులపై ఎలాంటి చర్యలు ప్రభుత్వం తీసుకోకపోవడంతో బీడీ కంపెనీలో బీడీ కంపెనీ యజమాన్యం విపరీతమైన దోపిడీకి పాల్పడతా ఉంది ప్రతి కార్మికుల నుండి కంపెనీ యజమానులు 2000 కూలీని దోచుకుంటున్నారు అనేక రకాల పేర్లతో కార్మికుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు పెద్ద మొత్తంలో బీడీల నుండి ఆదాయం వస్తున్న కూడా బీడీ కార్మికులకు పనికి తగ్గ వేతనం నిర్ణయించడం లేదు రాబోయే కాలంలో బీడీ కార్మికులందరికీ పిఎఫ్ తో సంబంధం లేకుండా నాలుగు వేల పెన్షన్ అమలు చేయాలని కనీస వేతనం 1000 బీడీలకు 600 రూపాయలు చెల్లించాలని ప్రతి ఒక్క బీడీ కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని 2000 బీడీల కోత విధించకుండా చేయాలని 26 రోజుల పని కల్పించాలని బీడీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నాణ్యమైన ఆకు తంబాకు అందించాలని ముశం రమేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సూరం పద్మ శ్రీరాముల రమేష్ చంద్ర జిందన్ కమలాకర్ దాసరి రూప. బేజిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అటవీ ఆంక్షలను వెంటనే తొలగించాలి

- సమస్య తీర్చలేని పక్షంలో ఎం ఎల్ ఏ రాజీనామా చేయాలి
- ఆంక్షల పేరుతో మండలాన్ని అభివృద్ధికి దూరం చేస్తే చూస్తూ ఊరుకోం
- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు- నీరటి రామ్ ప్రసాద్ పటేల్



**జన్నారం, నవభూమి:–** మండలాన్ని కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పేరుతో అభివృద్ధికి దూరం చేస్తున్నారని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు, అటవీ ఆంక్షలను వెంటనే తొలగించాలని ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు, అనంతరం గత 10రోజులుగా ఆంక్షలు తొలగించాలని దీక్ష చేస్తున్నా భూమాచారి బద్రీనాయక్ మద్దతును ప్రకటించి, సంతకాల సేకరణ పత్రాలను సభ్యులకు అందించారు, ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఫారెస్ట్ అధికారుల చేష్టలు మితిమీరి పోతున్నాయని అన్నారు, గత కొన్ని సంవత్సరాలుగా జన్నారం మండల ప్రజలు ఎదుర్కొంటున్న కీలకమైన సమస్య ఫారెస్ట్ ఆంక్షల పేరుతో భారీ వాహనాలను అనుమతించకపోవడం దీని వల్ల మండలం అభివృద్ధి కి దూరం అవుతుందని అన్నారు, నిజంగా పులులను కాపాడే బాధ్యత మన అందరిది కానీ మా జీవితాలను పణంగా పెట్టి లేని పులుల కోసం ఆంక్షలు పెడతారా!, ఈ ప్రాంత ఎం ఎల్ ఏ నిన్న మండలానికి వచ్చి కనీసం దీక్ష ప్రాంగణానికి రాకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు, జీవో49 విషయంలో ప్రతి సందర్భంలో రాజీనామా చేస్తా అంటూ ప్రకటనలు చేస్తున్నా ఎం ఎల్ ఏ కి మిమ్ములను గెలిపించిన మండల ప్రజల సమస్య కన్పించడం లేదా నిజంగా ప్రేమ ఉంటే మిమ్ములను గెలిపించిన ప్రజల కోసం మీరు రాజీనామా చేసి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో మమ్ములను ఆంక్షల పేరుతో ఎలా అయితే ఇబంధులు పెడుతున్నారో రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం మా గ్రామాలకు వస్తే అలాగే ఆంక్షలతో అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు సాయి చరణ్, ఈశ్వర్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్






**పాలకుర్తి నవభూమి జూలై 24** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం మొక్కలు నాటి,హెల్మెంట్ లు పంపిణీ చేసి,అనంతరం పాలకుర్తి చౌరస్తా లో కేక్ కట్ చేసి, కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల నాగిరెడ్డి పాలకుర్తి మాజీ ఎంపీపీ,పుస్కూరి శ్రీనివాస్ రావు పాలకుర్తి మాజీ జెడ్పిటిసి,బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఏసీఎస్ చైర్మన్ పాలకుర్తి,మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,కారుపోతుల వేణుఎఫ్ఏసిఎస్ వైస్ చైర్మన్,జరుపుల బాలు నాయక్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,దొంతమల్ల గణేష్ మండల సంయుక్త కారదర్శి,కత్తి సైదులు వల్మిడి మాజీ సర్పంచ్,వెన్నమనేని మురళీదార్ రావు,జిల్లా నాయకులు లకావత్ వెంకట్ నాయక్ మండల యువజన నాయకులు,బీరెల్లి రవి వర్మ మండల నాయకులు, యాకుబ్ నాయక్ మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు,పోశాల వెంకన్న మల్లంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, పసుల వెంకటేష్ మండల యువజన నాయకులు,గాదెపాక శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ కోశాధికారి,కోలా నారాయణ మండల నాయకులు,లకావత్ సురేష్ నాయక్ దయన్న వీరబిమని,బత్తిని మదన్,గడ్డం హరికృష్ణ,జిట్టబోయిన రమేష్,నిమ్మల అనిల్, ఎండీ యాకుబ్ అన్ని గ్రామాల బీఆర్ ఎస్ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు, యూత్,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీహెచ్‌ను సందర్శించిన కలెక్టర్ దంపతులు



**జనగామ నవభూమి ప్రతినిధిజులై(26):** జిల్లాలోని ఎంసిహెచ్ను జిల్లా కలెక్టర్ దంపతులు శనివారం సందర్శించి పరిశీలించారు. కళ్ళు తెరవని పసిబిడ్డను మానవత్వం, కనికరం లేని ఓతల్లి వదిలి వెళ్ళిపోయిన విషయం తెలిసిన ఓఅమ్మమనసు ఆబిడ్డ పైకి లాగింది. బిడ్డ ఆరోగ్యం ఎలా ఉందో?. ఒక్కసారి ఆబిడ్డను చూడాలని ఒక్కసారి వొడిలోకి తీసుకోవాలని అనుకున్నది ఆఅమ్మ. ఆఅమ్మ మరెవరోకాదని సాక్షాత్తు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సతీమణి డాక్టర్ సయ్యద్ అమ్రిన్ చేతులోకి ఆప్యాయంగా ప్రేమతో ఎత్తుకొని తల్లిగా లాలించారు. జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ గ్రామంలో తొమ్మిది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన నవజాత మగ శిశువు ప్రస్తుతం మహిళా శిశు ఆరోగ్య కేంద్రం (ఏం సి హెచ్) వైద్య పర్యవేక్షణలో ఉన్నవిషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి ఆపసి బిడ్డను చూడటానికి జిల్లా కలెక్టర్ దంపతులు సందర్శించారు. ఆ బిడ్డను చూడాలని ఆనాడే కలెక్టర్ దంపతులు అనుకున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ అందులోను ఎలాంటి కనీస వైద్యం అందని ఆబిడ్డకి ఇన్ఫెక్షన్లుసోకేఅవకాశాలు ఉన్న నేపథ్యంలోమెరుగైన వైద్యం అందిన తరువాత ఆబిడ్డను చూడటానికి కలెక్టర్ దంపతులు అక్కడకు వెళ్లారు. ముందుగా శిశువును కలెక్టర్ సతీమణికాసేపు వొడిలోకి తీసుకోని లాలించింది. తాను కూడా ఒక చిన్నారికి తల్లి కదా అనిపించి ఆపసి బిడ్డకి ఎంత వరకూ అవసరమో తెలుసుకొని. బావోద్వేగానికి లోనయినారు. ఎంతో ముద్దుగా ఉన్న ఆబిడ్డను చూస్తూ ఓపక్క సంతోషంతో మరో పక్క బాధతోనే. బిడ్డకు స్వయంగా అమ్మగా కలెక్టర్ సతీమణి పాలు తాపించారు. బిడ్డలు దేవుడు ఇచ్చే వరమని అలాంటి బిడ్డలను అనాధగా వదిలి వెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం శిశువు ఆరోగ్యపరిస్థితి చికిత్సపరమైన వివరాలను డాక్టర్లు వైద్య సిబ్బందితో కలెక్టర్ ధంపతులు అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,పిల్లలను రహస్యంగా వదిలే అవసరం ఉంటే లిఉయాల'లో వదిలి వెళ్లాలని వారి వివరాలను గొప్యంగాపెట్టడంజరుగుతుందని. అంతేగాని ఎక్కడ పడితే అక్కడ పసిబిడ్డలనువదలడంసమంజసం కాదన్నారు. ప్రతి జీవికి జీవించే హక్కు ఉంటుందని. పిల్లలు అవసరం లేని వాళ్ళు నవజాత శిశువులని ఊయలలో వదిలేయాలని అధికారులు అక్కున చేర్చుకొని. ప్రభుత్వం వారికి ఉజ్వల భవిష్యత్తును అందిన్తుంద న్నారు. అలాగే, ఎవరికైనా పిల్లల్నిఅప్పగించాల్సిన పరిస్థితి ఉంటే, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్స్ సంప్రదించవచ్చని చైల్డ్ హెల్ప్‌లైన్1098 లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సిఎఆర్ఎ.డబ్ల్యూ ఓ వి.ఇన్ ద్వారా చట్ట బద్ధమైన దత్తతప్రక్రియను అనుస రించవచ్చని తెలిపారు. పిల్లలను అనధికారికంగా దత్తత ఇవ్వడం తీసుకోవడం జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్ట%శీ% 2015 ప్రకారం నేరమని .ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై గరిష్టంగా మూడు సంవత్సరాల వరకు జైలుశిక్ష లేదా ఒక లక్ష రూపాయల వరకూ జరిమాన విధించవచ్చన్నారు ఈకార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.ఫ్లోరెన్స్, డా. యశ్వంత్ పెడియాట్రిషన్, నీలిమ నర్సింగ్ ఆఫీసర్ (ఎంసి హెచ్), డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ( డిసిపివో) రవి కాంత్, చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికుమార్, ఏంసి హెచ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్లిం స్మశానవాటికలో క్షుద్ర పూజలు



**రామకృష్ణాపూర్–నవభూమి** మందమర్రి మున్సిపాలిటీ 5వ వార్డులో గల పాకిస్తాన్ క్యాంపు పాలవాగు సమీపంలోని ముస్లింల స్మశాన వాటికలో క్షుద్ర పూజల కలకలం చోటుచేసుకుంది. గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ముస్లిం స్మశానంలో ఇద్దరి ఫోటోలతో కుంకుమ,గాజులు,మందు బాటిళ్లతో పూజలు నిర్వహించారని, ముస్లిం మైనారిటీ మతపెద్దలు తెలిపారు. శనివారం అక్కడి స్మశానంలో రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ అధ్యక్షులు లాడెన్ సోదరుడి సలాన బర్సి (సంవత్సరికం కర్మ) కార్యక్రమం సందర్భంగా వెళ్లగా వెలుగులోకి వచ్చింది. వెంటనే ఇట్టి విషయాన్నీ మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలుపగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని,స్మశానవాటిక చుట్టూ ప్రహరి గోడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ఇలాంటి సంఘటన ముస్లింల మనోభావాలు దెబ్బతీయడానికి ప్రయత్నించినటువంటి దుండగులను వెంటనే శిక్షించాలని కోరారు.

# మృతి చెందిన కుటుంబాలకి అండగా ఉంటున్న బిఆర్ఎస్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి




**వీపనగండ్ల జులై 27 నవభూమి :** వీపనగండ్ల మండలం పుల్గర్ చర్లలోని వారం రోజుల కిందట మృతి చెందినటువంటి బోయ గంగ రాములు భార్య సుగుణమ్మకి 5000 రూపాయలు మరియు 50కేజీల సన్న బియ్యాన్ని అందించడం జరిగింది అలాగే శీలం లక్ష్మి దేవమ్మ అనారోగ్యంతో మృతి చెందినటువంటి కుమారుడు శీలం విష్ణుకి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎద్దుల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ,,, గ్రామంలోని ఉన్నటువంటి బిఆర్ఎస్ కుటుంబాలను అదేవిధంగా గ్రామంలోని ప్రజలకి అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సాయంగా ఉంటాను అన్ని ఎద్దుల సురేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మధుగం నరసింహ ఎద్దుల నరేందర్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్ బాలస్వామి చిన్న రాముడు బిజ్జా కృష్ణయ్య బాపనపల్లి శశికాపూర్ బీజ్జా కేశవులు బొడ్డుపల్లి మన్యం బాపనపల్లి నాగరాజు మధుగం నాగరాజు బత్తుల బాలరాజు దండు గణేష్ వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల ధైర్యం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి




**రామగిరి, జులై 26 నవభూమి న్యూస్:** కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో యుద్ధంలో అమరులైన జవాన్లకు శనివారం కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మరియు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ 1999లో భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్తాన్ కు మన దేశ ఆర్మీ పరక్రమాన్ని చూపించింది. ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుండి పాకిస్తాన్ మీద యుద్ధభేరి మోగించి శత్రు సేనలను తరిమికొట్టింది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. నేడు కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా యుద్ధంలో అమరవీరులైనా జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తూ, అమరవీరులు ఇచ్చిన ధైర్యం, దేశ ప్రజలకు ఇచ్చిన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. మన మాతృభూమిని రక్షించుకోవడానికి మన సైనికులు తీవ్రమైన పరిస్థితుల్లో నిర్భయంగా పోరాడారు. ప్రతి సైనికుడికి మరియు వారి కుటుంబాలకు వారి త్యాగాలకు లయన్స్ క్లబ్ తరుపున వందనం చేస్తున్నాము. మన స్వేచ్ఛకు జవాన్లు చెల్లించిన మూల్యాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదు. నేటి తరం పిల్లలలో దేశభక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎంపటి శేషి కుమార్,తాటి సంతోష్,గుండం జ్యోతి, అష్టకళ పల్లవి, వోడ్నాల రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ భారీ వృక్షం



**జన్నారం,నవభూమి:–** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకుమం చిర్యాల నిర్మల్ ప్రధాన రహదారికి అడ్డంగా టిజిపల్లి గ్రామ సమీపంలో భారీ వృక్షం విరిగి పడింది తక్షణమే పోలీసులు సహాయక చర్యలు చేపట్టి వాహనాలు రాకపోకలు సాగించేందుకు తాత్కాలికంగా రోడ్డు ప్రక్కనుంచి వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. వాహనదారులకు కొంతమేర ఇబ్బందులు ఎదురైనా సహాయక చర్యలు చేపట్టడంతో వాహనాలు సాఫీగా వెళ్లాయి.

నవభూమి
www.navabhoomi.in


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లోని సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి:**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలోని సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని క్యాంప్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ గూగుల్ మీట్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని, సంబంధిత గృహనిర్మాణ శాఖ పిడి మత్రు నాయక్, గ్రామీణ అభివృద్ధి అధికారిణి, వసంత, పంచాయితీ అధికారిణి, స్వరూపలతో కలిసి ఎంపీడీవోలతో సమీక్షించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో వస్తున్న సాంకేతిక సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోజాబ్ కార్డు లేని లబ్ధిదారులు ఉన్నట్లయితే ఆయా కుటుంబాల నివేదిక అంద జేయాలన్నారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇల్లు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు.సాంకేతిక సమస్యలు ఉన్న మండలాలలో సమస్యలు పరిష్కరించేందుకు ఈడిఎం వెళ్లాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో ఈకేవైసీ సమస్యలతో పాటు బ్యాంక్ అకౌంట్స్ ఉపాధి హామీ జాబ్ కార్డ్స్ వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని పరిష్క రించడం జరుగుతుందన్నారు.ఇండ్ల నిర్మాణాలలో క్లియరెన్స్ ఉన్న లబ్ధిదారులు ఇండ్లను నిర్ణీత వ్యవధిలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పూర్తి చేయాలని,అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవా లన్నారు.ఈగూగుల్ మీట్లో ఎంపీడీవోలు జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఎంపీడీఓ రవీందర్







**పాలకుర్తి నవభూమి జూలై 25:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాలకుర్తి మండల ఎంపీడీఓ రవీందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కట్ల రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో...శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు లోనే శ్రీనివాస్, తోడేటి చిన్న యాదయ్య,ఏలూరి యాకన్న,ఇందిరమ్మ కమిటీ మెంబెర్లు బొందుగుల కొండన్న,గన్నా సునీత,ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్న,శాతపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మారుజోడు సంతోష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పసులాది లక్ష్మయ్య,పసులాది నారాయణ,పసులాది ఎల్లయ్య,గాదరి వెంకన్న,పసులాది శివ, బీరెల్లి చిన్న నాగయ్య, తదితరులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ

### జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధిజులై(26)** జిల్లాలోని లింగాల గణపురం మండలంలో బండ్ల గూడెంఅంగన్వాడిపూర్వప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులతో కలిసి ఆకస్మికంగాశనివారంతనిఖీ చేశారు.అనంతరం పిల్లలను పరీక్షించి రికార్డులను పరిశీలినతో నిర్వహణ తీరును అడిగి తెలుసు కున్నారు.పిల్లలకు పౌష్టికాహారాన్ని అందచేయాలనిప్రతిరోజుహాజరైన పిల్లల వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.పిల్లలకు ఉండిన ఆహార పదార్థాలను అదనపు కలెక్టర్ స్వయంగా కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు.సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నందున చిన్నారులకు వేడిచేసి చల్లార్చిన త్రాగునీరు ఇవ్వాలన్నారు.పిల్లలను ప్రతిరోజు వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలన్నారు.అశ్రద్ధతగదని తెలియజేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహనిర్మాణాల్లోవస్తున్న సాంకేతిక సమస్యలు పరిష్క రించాలని లేనిపక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని జాప్యం చేయరాదన్నారు.ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టేందుకు అధికారులు లబ్ధిదారులనుప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో గృహ నిర్మాణశాఖఅధికారి మాత్రు నాయక్, ఈడియం గౌతమ్ రెడ్డి, ఇన్చార్జ్ఎంపీడీవోరఘురామకృష్ణ, సిడిపిఓఇతర అధికారులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి జూలై 26:-** మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం బాలెంపల్లి గ్రామంలో శనివారం తీజ్ పండుగ వేడుకలు జరిగాయి. బంజారాల సాంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగ వేడుకలలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పంటలు బాగా పండి రైతన్నలకు లాభాలు అధికంగా రావాలని గిరిజన దేవతను కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు


- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్
- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి, పొంగులేటి.శ్రీనివాసరెడ్డి

**జనగామ నవభూమి ప్రతినిధిజులై(26)** ఇందిరమ్మఇండ్లసర్వేలో ఇండ్లస్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల15లోగా కేటాయించాలని, అర్హులైన లబ్ధిదారుల ఎంపికను వెంటనేచేపట్టాలని రాష్ట్రరెవెన్యూ హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయిల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు.ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ఇసుక,చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు,సందేహాలు,సమస్యల పరిష్కారానికి హైదరాబాద్లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేస్తామనితెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యుల భాగస్వామ్యంతో ప్రతిమండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించు కోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులుపని చేయాలనిమంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయశాఖ మంత్రి కొండా.సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు.గౌరవరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పని చేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనిప్రభుత్వప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డిపిఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు.వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైనమామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందన్నారు. అయితే ఎయిర్ పోర్ట్కు అవసరమైన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు.కాకతీయ మెగ టెక్స్ టైల్ పార్కు సంబంధించిన రాజీవ్ గాంధీ టౌన్ షిప్లో ఆర్ఆర్ ప్యాకేజీతో 1398 మంది లబ్ధిదారులను గుర్తించి 863 ప్లాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈకాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పనపూర్తి కావాలనిఆదేశించారుఅలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్టైల్ పార్క్లో స్థానిక యువతకు ఉపాధి,ఉద్యోగకల్పనకు అత్యంత ప్రాధాన్యతఇవ్వాలన్నారు.రూ.4170కోట్లతో2057జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికివీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు. భద్రకాళీఆలయమాడ వీధులతోపాటు కల్యాణ మండపం,పూజారి నివాసం విద్యుత్ అలంకరణలను వచ్చేదసరానాటికిఅందుబాటులో తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానేస్వయంగావస్తానని చెప్పారు. రోప్వే, గ్లాస్బ్రిడ్జితో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని,2.06 కోట్ల రూపాయలమట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు.ఈవర్షాకాలం పూర్తయిన వెంటనే ఈచెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు.ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైనభూమిని గుర్తించాలని సూచించారు.హాస్టల్లో విద్యార్థులకు,హాస్పిటల్లో ప్రజలకు మరింత మెరుగైనసేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈసమావేశంలో మహబూబద్ పార్లమెంట్సభ్యులు బలరాంనాయిక్,స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.నాగరాజు,భూపాల పల్లి శాసన సభ్యులు గండ్ర. సత్యనారాయణ, పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు పోచంపల్లి.శ్రీనివాస్రెడ్డి,బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి,బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు.సుధా రాణి,వివిధ శాఖలకుసంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు,ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు,తదితరులు పాల్గొన్నారు



# కట్నం తిరిగిస్తేనే దహన సంస్కారాలు





**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణానికి చెందిన ఓ యువతికి సంబంధించిన విషాదకర ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మృతిచెందిన మహిళకు గతంలో ఇదే ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడు ముద్దసాని సురేష్తో వివాహం జరిగింది. వివాహ సమయంలో 50 లక్షల నగదు, 30 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చినట్లు అమ్మాయి కుటుంబ సభ్యులు తెలిపారు.వివాహ అనంతరం సురేష్ చేసిన కొన్ని అక్రమ కార్యకలాపాలు , కుటుంబ విభేదాల నేపథ్యంలో, అమ్మాయి తన తల్లిగారి వద్దే జీవితం కొనసాగిస్తూ వచ్చారు.ఇటీవల పెద్దపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గాండ్ల సత్యం అక్కడికక్కడే మృతి చెందగా అతని కుమార్తె ముద్దసాని లావణ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది.దహన సంస్కారాలకు తీసుకెళ్లే సమయంలో పెద్ద వివాదం చెలరేగింది.సురేష్ తీసుకున్న కట్నం తిరిగి ఇవ్వాల్సిందే అంటూ మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కట్నం తిరిగి ఇస్తేనే తమ కుమార్తె దహన సంస్కారాలు చేస్తామంటూ, లేకపోతే శవాన్ని సురేష్ ఇంటి ఎదుట నిలిపి బైఠాయించేందుకు సిద్ధమవుతున్నట్లు కుటుంబ సభ్యులు హెచ్చరించారు.భారీగా మోహరించిన పోలీసులు మృతురాలి బంధువులు భర్త ముద్దసాని సురేష్ కట్నం డబ్బులు తిరిగి ఇస్తేనే దహన సంస్కారాలు చేస్తామని మృతురాలి తల్లి మృతదేహంతో ముద్దసాని సురేష్ ఇంటి ముందు బైఠాయించేందుకు ప్రయత్నించడానికి చూస్తున్నారని




సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నిలిపివేశారు.ఈ ఉదంతం ఎలాంటి లా అండ్ ఆర్డర్స్ తలెత్తకుండా ఇక్కడికి చేరుకున్నామని పోలీసులు తెలిపారు.అనంతరం పెద్దమనుషుల సమక్షంలో ముద్దసాని సురేష్ కట్నం నగదును తిరిగి ఇస్తానని ఒప్పుకోవడంతో మృతురాలి తల్లి మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్ళింది.

## ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో

# యూరియా నిలువల పరిశీలన

**నేరేడుచర్ల జులై 26 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా రాష్ట్ర మార్క్ఫెడ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు నల్గొండ జిల్లా మార్క్ఫెడ్ డైరెక్టర్ పద్మ మేడం, మరియు హుజూర్నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రవి నేరేడుచర్ల మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం నందు యూరియా నిలువలు స్టాక్ రిజిస్టర్స్ వెరిఫై చేయడం జరిగినది అదేవిధంగా జాన్పాడు రోడ్ల గల పద్మ ఫర్టిలైజర్ షాప్ను కూడా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు యూరియా నిలువలో తగినన్ని ఉన్నాయని, ఎరువుల కొరత ఏమీ లేదని తెలిపారు మరియు కృత్రిమంగా ఎవరైనా ఎరువుల కొరత సృష్టించిన వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగినంత యూరియా సమయానికి అనుకూలంగా రైతులకు సరఫరా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.



## పెంబర్తిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన





**జనగామ నవభూమి ప్రతినిధి:**విద్యార్థులు బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం పెంబర్తిలోని మహాత్మ జ్యోతి రావు పూలె బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ముందుగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి ఎంత మంది హాజరయ్యారని ఎంత మంది సెలవులో ఉన్నారని చూశారు.అనంతరం కిచెన్లో ఉండే వంట సరుకులను పరిశీలించారు గాలి వెలుతురు వచ్చే విధంగా చూసుకోవాలని,కిచెన్న్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు.వంటకు ఉపయోగించే ప్రతీ వస్తువును ఒకటికి రెండు సార్లు చెక్చేసుకోవాలన్నారు.అనంతరం పదవతరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి వారిఅభ్యాసన సామర్థ్యాలను కలెక్టర్ పరీక్షించారు.ఎవరికి ఏసబ్జెక్ట్ అంటే ఇష్టమని, ఏది కాస్త ఇబ్బందిగా అనిపిస్తుందని ప్రతీ విద్యార్థినిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మరింత ఎక్కువ సమయం కేటాయించి,ఏసబ్జెక్టో వెనుకపడి ఉన్నారో? తెలుసుకొని అందుకనుగుణంగా ప్రత్యేక తరగతులను నిర్వ హించాలని ప్రిన్సిపాల్ లలితకు కలెక్టర్ సూచించారు. బాగా చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటదని, ఒకరి మీద ఒకరు ఆధారపడాలిసినఅవసరంరాదని తల్లిదండ్రులకు ఏకష్టం లేకుండా చూసుకునే స్థాయికి ఎదగా లన్నారు.ఈకార్యక్రమంలో డిఈఓ భోజన్న,మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాల, కళాశాల డిసిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య కేంద్రాలను డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ





**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని యశ్వంత పూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు పెంబర్తి గ్రామ ప్రాథమికకేంద్రం ఒబులాకేశ్వాపూర్ను శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె.మల్లిఖార్జునరావు ఆకస్మికంగా తనిఖీతో పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,.టీకా కార్యక్రమాల పర్యవేక్షణపై లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాతృమణులతో మాట్లాడి, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు తప్పకుండా టీకాలువేయించాలనీ సూచించారు.పరిసర పరిశుభ్రత, కాల్వల పరిశీలనతో గ్రామంలోని నిల్వనీటి ప్రదేశాలు,మూసివేయని కాలువలను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శిని కలిసి కాలువలలో నీరుసరిగ్గావెళ్లేందుకు అడ్డంకులు తొలగించాలని, చెత్త తొలగింపునకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దోమల నియంత్రణ చర్యలపై గ్రామంలోఎంఎల్హెచ్పీ,ఏఎన్ఎం ఆశాకార్యకర్తలు ఇతరడిపార్ట్మెంట్ల సమన్వయంతోక్రమంతప్పకుండా పర్యటనలు నిర్వహించాలన్నారు దోమలుఅభివృద్ధిచెందేప్రాంతాలు గుర్తించి వాటి నియంత్రణచర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామస్తులతో పరస్పర చర్యపై చర్చించి, వారి ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు ఇతర సీజనల్వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం

**నేరేడుచర్ల జులై 26 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లయన్స్ క్లబ్ వారు ఈ రోజు ప్రత్యేక అల్పాహార కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన, లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో, హరిహర వీరమల్లు సినిమా విజయవంతం అయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి సేవలందించడంలో ముందుండాలని, సేవ కార్యక్రమాల ద్వారా వారికి సహాయంగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

సుమారు 200 మందికి అల్పాహారం అందించడం గర్వకారణమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు లయన్ కొ కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, క్లబ్ సీనియర్ సభ్యులు సూరిబాబు, గుండా సత్యనారాయణ, పూర్ణచంద్రారెడ్డి, రామస్వామి, లీలా శ్రీను, చిత్రం, లాయర్ విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, చిలక రాజు శ్రీను, ధనుంజయ నాయుడు, శ్రావయ్య తదితరులు పాల్గొన్నారు.క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు.





# ప్రతి ఇంటికి మొక్కలను పంపిణి చేయాలి

**జనగామ నవభూమి ప్రతినిధిజులై(26)** ప్రతిఇంటికిమొక్కలను పంపిణి చేయాలని జిల్లాఅధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం లింగాల ఘనపురం మండలంలోని బండ్లగూడెం గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని అధికారులు స్వయం మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలను నాటారు.స్వయం సహాయక సంఘాల మహిళలందరూ ప్రతిఇంటికి మొక్కలు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతిఇంటికి ఇండ్లలో పెంచుకునే%శీ%దుకు ఆరు మొక్కలను మహిళలకు అందజేస్తూ ప్రతి మొక్కను నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక మొక్క కూడా వృధా కానీయరాదన్నారు.పచ్చదనం పెంపుతో పర్యావరణం పరిరక్షింప బడుతుందని వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలన్నారు.

అంతేగాక మొక్కలు పెంచకపోతే ఆక్సిజన్ కొరత ఎదుర్కొంటామని భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అందుకు కావలసిన మొక్కలు విరివిగా నాటాలన్నారు.మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈకార్యక్రమంలో మండలఅభివృద్ధిఅధికారి,స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎస్డియం న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలు





**వనపర్తి, జూలై 26(నవభూమి ప్రతినిధి):**శనివారం వనపర్తి జిల్లాలో ఉన్న ఎస్.డి.యం. న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ వేడుకలకు తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వనపర్తి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైకోర్టు జడ్జిని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా న్యాయస్థానం నుండి సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రెటరీ వి. రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ఎస్సైగా పదోన్నతి



**జన్నారం, నవభూమి :-** జన్నారం పోలీస్ స్టేషన్‌లో గత మూడు సంవత్సరాల 7 నెలలు పాటు ఏ ఎస్సైగా గా విధులు నిర్వహిస్తూన్న గోగుర్ల ముత్యం ఎస్సైగా ప్రమోషన్ పొంది. ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లనున్నారు. గత ముదున్నర సంవత్సరాలుగా విధినిర్వహనలో ఎంతో నైపుణ్యం గా పనిచేస్తూ పై అధికారులు ఉత్తర్వు మేరకు ప్రజల తో మమేకమై వారితో మాట్లాడి స్టేషన్ కు వచ్చిన బాధితులకు న్యాయం జరిగే విదంగా కృషి చేస్తు ఇరువురి కి కౌన్సిలింగ్ చేసి రాజి కుదిర్చే వారు, కమ్యూనిటీ పోలీస్ సైబర్ నేరాలు గురించి ప్రజల కు అనేక అవగాహనా కార్యక్రమా లు నిర్వహించేవారు.

## పలు బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి జూలై 26** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన,బాధిత కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి, శనివారం పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా..పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి, మంచుప్పల, విసునూర్, గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షలు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండి మదర్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చోరికి గురైన మున్సిపల్ వాటర్ సప్లయి గేట్ వాల్వ్, ఆటో స్వాదీనం

### నలుగురు దొంగల అరెస్టు

### ఇన్‌స్పెక్టర్ మోతిరామ్

**మిర్యాలగూడ నవభూమి, జులై 26:-** మిర్యాలగూడ మున్సిపాలిటీకి చెందిన విలువైన పాత ఇనుమును అపహరించిన నలుగురు దొంగలను అదుపులోకి తీసుకొన్నట్లు ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.మోతీరామ్ తెలిపారు. శనివారం ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను విలేకరుల సమావేశంలో ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కేదారి కోటేష్, కత్తుల సాయికుమార్, ఉబ్బపల్లి వేణు, ఈగల రాకేష్ లు ముఠాగా ఏర్పడి పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో మున్సిపాలిటీ వాటర్ ట్యాంకు వాచ్మెన్ గదిలో సుమారు టన్ను బరువున్న గేట్ వాల్వ్ ఉండగా, దానిపై కన్నేసిన సదరు నిందితులు ఈనెల 23న దొంగిలించి సమీపంలోని కంపచెట్ల మధ్యలో దాచి పెట్టారు. గేట్ వాల్వ్ ను పాత ఇనుము షాపులో అమ్ముకునేందుకు శనివారం కేదారి కోటేష్ కు చెందిన ఆటోలో తరలిస్తుండగా, రాజీవ్ చౌక్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న ఒన్ టౌన్ పోలీసులు వాహనాన్ని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చోరికి గురైన వాల్వ్ విలువ సుమారు రూ.80,000లు ఉంటుందన్నారు. నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశం మేరకు కేసును చాకచక్యంగా చేదించిన ఒన్ టౌన్ ఎస్ఐ ఏ.సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ దైద సైదులు, కానిస్టేబుల్స్ సిహెచ్.వెంకటేశ్వర్లు, బి.ప్రసాద్ లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.




### వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు

# నాణ్యమైన భోజనం పెట్టాలి













**వనపర్తి, జూలై 26(నవభూమి ప్రతినిధి):** వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు, విద్యాలయాల్లో భోజనం చేసే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. వంట గది, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో గల నర్సింగ్ కళాశాల, మర్రి కుంట వద్ద గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. నర్సింగ్ కళాశాల వసతి గృహంలో వంట గది, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఖచ్చితంగా ఉండాలని, రిజిష్టర్ నిర్వహణ జరగాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వచ్చే వంట సరుకు పై చివరి గడువు తేదీ పరిశీలించాలని, గడువు తీరిన సరుకు, నాణ్యత లేని సరుకు వస్తె తిరిగి పంపించాలని, ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులను సూచించారు. అనంతరం మర్రికుంట వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను సందర్శించారు. గత సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు. ఐఐటి, ఎన్ఐటి లలో ఎంతమంది సీట్లు సాధించారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 11 మంది విద్యార్థులు ఐఐటీలో సీటు సంపాదించాలని ప్రిన్సిపల్ వివరించారు. స్పందించిన కలెక్టర్ వచ్చే సంవత్సరం ఈ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సంపాదించే విధంగా బోధన జరగాలని సూచించారు. సీట్లు పొందిన వారిని, అధ్యాపకులను కలెక్టరేట్ లో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. 9, 11 వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్ తరగతులు నిర్వహించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలియజేశారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు పైథాగ్రస్ సబ్జెక్ట్ బోధించిన కలెక్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కలెక్టర్ సామర్థ్య పరీక్ష నిర్వహించారు. పైథాగ్రస్ సబ్జెక్ట్ లో ప్రశ్నలు వేసి బోర్డు పై సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వేసిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇవ్వడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐఐటి ప్రవేశ పరీక్షల్లో సమస్యలు సులువుగా, త్వరగా సమాధానం ఎలా చేయాలో మెళుకువలు నేర్పించారు. ఈసారి అత్యధిక విద్యార్థులు ఐఐటి ఎన్ఐటి లలో సీట్లు సంపాదించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బీఆర్ఎస్వి రాష్ట్ర సదస్సులో నియోజకవర్గ బీఆర్ఎస్వి నాయకులు






**పాలకుర్తి నవభూమి జూలై 26** బీఆర్ఎస్ నేత రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం...బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో...మండలాల నుండి తరలిన బీఆర్ఎస్వి నాయకులు హైదరాబాద్: మల్లాపూర్ లో గల వీఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వి రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం..బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అధ్వర్యంలో ఆరు మండలాలు, పాలకుర్తి, తొర్రూరు, దేవరుప్పుల, రాయపర్తి, కొడకండ్ల, పెద్ద వంగర మండలాల బీఆర్ఎస్వి నాయకులు శుక్రవారం పాల్గొన్నారు.ఈ సదస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు గారు పాల్గొని కాళేశ్వరం, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి కాళేశ్వరం, బనకచర్ల వల్ల లాభనష్టాలను విద్యార్థి విభాగం నేతలకు వివరించిన కేటీఆర్, తన్నీరు హరీష్ రావు.ఈ సదస్సు పాల్గొన్నటానికి వచ్చిన నియోజకవర్గ బీఆర్ఎస్వి నాయకులకు జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్, పల్లా సుందర్ రాంరెడ్డి లు కలిసి భోజనం చేసి, టి తాగి బీఆర్ ఎస్వీ నాయకులతో మాటమంతి చేశారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన నాయకులు కొతి ప్రవీణ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుకొండ వెంకటేష్, బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి వడ్లకోండ వినయ్, బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శులు సుధీర్, రాజ్ కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతిష్, గుండె రమేష్,దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షులు నవీన్ నాయక్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పందెనబోయిన మధు, పోశాల పవన్, రాహుల్ నాయక్, సింహాద్రి, సిరాజ్, అనుదీప్, మహేష్, రాంబాబు, యాకూబ్ పాషా, శ్రీకాంత్, అరుణ్, జగన్, పరుషరాం, తండా ఉపేందర్, ప్రవీణ్, శివ కుమార్, సాయి, సన్ని, గణేష్,నరేష్,ప్రదీప్, శేఖర్, సతీష్, వేణు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## జీపీవో లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష సజావుగా నిర్వహించాలి

◆ భూభారతిదరఖాస్తులపరిష్కారం వేగవంతం కావాలి ◆ జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) రోహిత్ సింగ్

**జనగామ నవభూమి ప్రతినిధి జులై(26)** ఏబివి డిగ్రీ కాలేజ్లో నేడు ఆదివారంజరగనున్న జిపివో లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు.సర్వేయర్ల అర్హత పరీక్ష ఏర్పాట్లను అదనపుకలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈసంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూపరీక్ష సజావుగా జరిగేలా సరైన పర్యవేక్షణతో ఏర్పాట్లన్నిపక్కగాఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదేరోజుసాయంత్రం కలెక్టరెట్లోని కాన్ఫరెన్స్ హాల్లో.. భూభారతి సదస్సు లో వచ్చిన దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ మూడుమండలాలకు సంబందించిన సమీక్ష అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించారు.దరఖాస్తుల విచారణ ప్రక్రియను ఆలస్యంగా చేస్తున్న దేవర్పుల, స్టేషన్ఘనపూర్, కొడకండ్ల మండలాలకు సంబందించిన



అధికారులను పిలిపించి దరఖాస్తుల విచారణ త్వరగా పరిష్కారం అయ్యేలా అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**నస్పూర్, నవభూమి:-**పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా, దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ సూచించారు. విలేజ్ నస్పూర్‌లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ పలు ఇళ్లను సందర్శించారు. ఇంటి పరిసరాల్లో నీటి గుంతలు ఉండగా అందులో దోమలు నివారణ మందు స్ప్రే చేయించారు. నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. దోమకాటు కారణంగా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా వ్యాప్తి చెందుతాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత, నస్పూర్ మెడికల్ ఆఫీసర్ వెంకటేష్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, జిల్లా మాస్ మీడి యా అధికారి బుక్కం వెంకటేశ్వర్ పాల్గొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిప్రతీ ఒక్కరు పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జైపూర్ మెడికల్ ఆఫీసర్ ముస్తాఫా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముదిగుంట గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 65 మందికి వైద్య పరీక్షలు చేసి




18 మంది రక్తనమూనాలను సేకరించారు. అనంతరం గ్రామంలోని వీధులను పరిశీలించి కుండీలు, కూలర్లు, డబ్బాల్లో ఉన్న నీటి నిల్వలను పారబోయాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్యులు అశోక్‌కు మార్, కమలాకర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలని దండేపల్లి వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ అన్నారు.

## రోటరీ క్లబ్ అధ్యక్షురాలిగా రాయపూడి భవాని, కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**మిర్యాలగూడ నవభూమి, జులై 26:-** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ లోనీ విట్రోస్ బ్లాంకెట్ హాల్లో ఈ నెల 27న సాయంత్రం 7 గంటలకు రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ 2025-26 నూతన కార్యవర్గం 48వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు రేపాల అంతయ్య తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులుగా రాయపూడి భవాని, సెక్రటరీగా వాసవి రేపాల అంతయ్య కార్యవర్గం ప్రమాణ స్వీకారం, బాధ్యతలను స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైండ్ పవర్ వరల్డ్ రికార్డర్ టి వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్టాలేషన్ ఆఫీసర్, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ టి రాజశేఖర్రెడ్డి, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.మురళి లు హాజరుకానునట్లు రేపాల అంతయ్య తెలిపారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ అన్ని కార్యవర్గ కార్యవర్గాలు, రోటరీ క్లబ్ సీనియర్ లీడర్లు, సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం





**నేరేడుచర్ల జులై 26 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా రాష్ట్ర కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ గారి ఆదేశముల మేరకు తేది 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 55వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 26.07.2025 శనివారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 09వ వార్డులోని విద్యానగర్ ఏరియా యందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయుటకు గ్రూపులు ఏర్పాటు చేయుటకు సర్వే నిర్వహించటం జరిగినది. 09వ వార్డులోని విద్యానగర్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 6వ వార్డు మరియు 8వ వార్డు నందు మొక్కలు నాటడం జరిగినది. 8వ వార్డు శాంతినగర్ లోని స్కూల్‌లో సడెన్ విజిట్ చేసి సమస్యల గురించి తెలుసుకోవటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా , ప్రజా ప్రతినిధులు, సభ్యులు, మరియు ప్రజలు హాజరయ్యారూ

## యువతను సాంకేతిక రంగం వైపు నడిపించాలి

### జిల్లా పరిశ్రమల కమిటీ ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా పరిశ్రమక శాఖ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్

**వనపర్తి, జూలై 26(నవభూమి ప్రతినిధి):**యువతను సాంకేతిక రంగం వైపు నడిపించాలని జిల్లా పరిశ్రమల కమిటీ ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా పరిశ్రమక శాఖ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఐటిఐ నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అనుగుణంగా యువతను మార్చడానికి పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కొత్తగా టీ గ్రేట్ వే జిల్లా కమిటీని నిర్మించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కార్మిక శాఖ అదనం కమిషనర్ కన్వీనర్, ఐటిఐ ప్రిన్సిపాల్ కె. రమేష్ బాబు, కమిటీ సభ్యులు ఎండి. జానీ పాషా, కె.శివ నవత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ పాల్గొన్నారని వనపర్తి జిల్లా సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

